# తడిసిన మనస్సు

## జాంపెల్లి పద్మ

రోజులు గడిచినకొద్దీ... మా ఇంట్లో విడదీయరానంతగా కలిసిపోయింది వైశాలి... తన మాటల గలగలలమాటున వైశాలి పిన్నితాలూకు ఆరళ్ళు... చివాట్లు... ఇవేవీ విన్పించేవి కావు... ఎప్పుడూ నవ్వుతూ... తుళ్ళుతూ...

వయస్సు మీదపడుతున్న కొద్దీ... ఆలోచన్ల భావం ఎక్కువవుతున్న కొద్దీ... రాత్రిళ్ళు నిద్రతాలూకు సుఖం క్రమంగా దూరమవుతుందేమో... అంటే... నా ఉద్దేశ్యం పొద్దుపోయేదాకా నిద్ర రాకపోవడం.. తెల్లారడానికి కొద్ది గంటలముందే మెలకువ రావడం... ఇవన్నీ క్రమంగా జరిగిపోతాయేమో అని... నా చిన్నప్పుడు మా అమ్మమ్మ పక్కలో పడుకుంటే... ఓ పక్క తన పొట్టమీద చెయ్యేసి... వొదిగొదిగి పడుకోవడం లో ఆనందం... ఇంకోపక్క ఆవిడ పణుగుడు...' వినడం తాలూకు అసహనం!... ఎప్పుడో... ఏ అర్థరాత్రో... నిద్రలేపి... జీవితంలో ఎదురయ్యే ఒడిదుడుకుల గురించి... విడమర్చి చెప్పడానికి ప్రయత్నించేది... 'ఈ ముసలాళ్ళకేం పనుండదు... హాయిగా ముసుగేస్కుని పడుకోక... ఏవిటో... ఈ పణుగుళ్ళు!. .. వెడామడా తిట్టుకుని... వెనక్కి వెళ్ళిపోయే వాడ్ని!... మా అమ్మమ్మ తాలూకు అవస్థే.... ఎప్పుడు నాకు... తలెత్తి గోడగడియారం కేసి చూశాను... అయిదున్నర కావొస్తోంది... అప్పటికి నాకు మెలుకువొచ్చి యే రెండు గంటలో అవుతుండొచ్చు... అప్పట్నుంచి... అటు దొర్లి... ఇటు దొర్లి... కళ్ళు గట్టిగా మూస్కుని... అబ్బే... స్థిమితంగా వుండలేకపోతున్నాను...

లేచి పక్కమీద కూచుని పక్కకి చూశాను.

—పక్క మంచమ్మీద... నా భార్యామణి... చిన్నది ప్రదీప... ప్రశాంతంగా నిద్ర పోతున్నారు... ఇంకో మంచంమ్మీద మూడోది తపస్వి... దాని మొహమ్మీద స్పష్టమైన చిరునవ్వు మెరుస్తోంది... నిద్రలో సైతం కొన్ని క్షణాలు... వాళ్ళ అదృష్టానికి కాస్సేపు అసూయపడి... తలుపు తీసుకుని వాకిట్లోకొచ్చాను...

-- సన్నటి చలి... తుంపరగా మంచు కురుస్తోంది... మం గో తడిసిన గడ్డిపరకలు... తెల్లగా మెరుస్తున్నాయ్ ... ముచ్చటపడి నాటుకున్న... వైట్‌క్వీన్ తాలూకు పరిమళాలు... ఇంకా... ఆ పరిసరాల్ని విడవలేవేమో... ఆ వాసన... మత్తుగా... ఈ అందాల్ని ఆస్వాదించడానిక్కావలసిన ఓపిక, భావుకత... నామంచి ఎప్పుడో పారిపోయినా మనసు కాసింత తుళ్ళిపడింది...

సూటిగా ముందుకు చూశాను... కొన్నిగజాల దూరంలో ఎదురుగావున్న ఇంటిముందు... వోణీని నడుంచుట్టూరా తిప్పుకుని... వాకిట్లో ముగ్గులేస్తోందా అమ్మాయి... వైశాలి... అవును వైశాలే... తనని చూడంగానే నా పెదాలపైకి వొక చిన్న నవ్వు జరజరా పాకిపోయింది...

— నిన్నపొద్దున్నే ఆ ఇంట్లోకి అద్దెకి దిగారు వాళ్లు... ఆ ఇంట్లోకి చేరిన కాస్సేపటికే

— వోణీ అంచుల్ని మతారంగా తిప్పుకుంటూ... అరుగుమీద కూచున్న నా దగ్గరకొచ్చి...

'ఇందాకట్నుంచి చూస్తున్నాను... మీ మొహంలో నవ్వు తాలూకు చాయలే కన్పించడంలేదు... ఏం... నవ్వాలి... అంకుల్... ఇంత అసహ్యకరమైన జీవితంలో మనకున్న ఒకే ఒక అదృష్టం... నవ్వు...' గబగబా అంటుంటే... నిజం చెప్పొద్దూ... ఆ పిల్ల తెగువకి ముచ్చటేసింది... ముక్కూమొహం పరీక్షగా చూడ్డం ఇదే మొదటిసారి కదా... ఐనా... అంత ధయిర్యవేవిటో ఈ పిల్లకి...?!

'ఒసేవ్... వైశీ...' ఎదిరింట్లోంచి వో కీచుగొంతు. .. రాసుకుపోయినట్టుగా... ఆడగొంతే అది...

— 'అదిగో... మా హిట్లర్ మండి పిలుపొచ్చింది. మళ్ళీ వొస్తానంకుల్... అన్నట్టు... నా పేరు వైశాలి... నా పేరంటే నాకెంతిష్టమో... ఎందుకంటే మా అమ్మ పెట్టిన పేరు కదా?' జీరపోయిన గొంతుతో చెప్పి... క్షణంలో మామూలైపోయి... నా ఎదుట్నుంచి మాయమైపోయింది...

'ఎవరండీ...?!''. అప్పుడే బయటకొచ్చిన శారద అడిగింది.

'ఎదురింట్లో దిగారు చూడు... వాళ్ళ తాలూకు అమ్మాయి...'

'చురుకైన పిల్లలాగుందే... అప్పుడే పరిచయం చేసుకున్నట్టుగా ఇస్తోంది...'

'అవును' సన్నగా నవ్వాన్నేను... దొంగచాటుగా విందన్నమాట శారద...

నిన్నటి సంఘటనని గుర్తుచేసుకుంటూ.. మళ్ళీ వైశాలికేసి చూశాను...

తనని చూస్తున్నకొద్దీ... అప్పుడెప్పుడో... కాలేజీరోజుల్లో... నా క్లాస్‌మేట్... శార్వరి గురించి...

అర్ధరాత్రిళ్లు... ఒంటరిగా... డైరీలో రాసుకున్న... రాతలు గుర్తొచ్చాయి... ఆ రాతల్ని నేను కవిత్వమనే అనుకునేవాడ్ని...

'మోహపు చీకట్లు నన్ను కప్పేస్తున్నపుడు...
వో మేఘం... వొంగి రహస్యంగా అంది...
'నక్షత్రాల నరువలోంచి...
జారిపోయిందో... ఒంటరి నక్షత్రం...
ఈ మంచు పర్వతాల్లోనే... నువ్వుగానీ చూశావా?!
కన్పిస్తే చెప్పు... పట్టుకెళ్తా అని...
నాకనుమానం... ఆ నక్షత్రం నువ్వు కాదుకదా అని...!!'

— ఆఖర్నెప్పుడో శార్వరి పెళ్ళిపత్రికని... నా చేతిలో పెట్టి వెళ్తూవెళ్తూ అంది. 'రహస్యంగా ప్రేమించడం గొప్పకాదు బాబూ... అది ఎదుటివ్యక్తికి చెప్పుకోగలగాలి ...!'

కొన్నాళ్ళు నా చేతకాని తనమ్మీద కోపంవొచ్చి బాధపడిపోయినా ఆపైన మర్చిపోయాను.. ఆ రోజుల్ని. క్రమంగా శార్వరినీ...!!

— ఇదిగో... ఎప్పుడు... అప్పటి శార్వరిలోని ముగ్ధత్వం... ప్లెజంట్‌నెస్...

ఇవన్నీ వైశాలిలో కన్పిస్తున్నాయ్... కొంపదీసి.. శార్వరి కూతురు కాదుకదా...

వైశాలి... ఛ... నా సందేహం నన్ను వెక్కిరించింది. శార్వరి పెద్ద బిజినెస్ మాగ్నెట్‌ని పెళ్ళాడి... ఎక్కడో స్టేట్స్‌లో వుంటోంది... ఈ అద్దెకొంపల్లోకెలా వస్తుంది? ఈ నెధవ బతుకుల్ని?! నా ఆలోచనలు ఆగిపోయాయి... స్వాప్నిక జగత్తులోంచి భూమ్మీదకు పడిపోయాను...

— ...నెధవ బతుకులు... అవును.. మధ్యతరగతి బతుకుల్ని ఈదుతోన్న మనుషులు... ఈ మాటని రోజుకి ఎన్నిసార్లు వల్లె వేసుకుంటారో... నిట్టూరుస్తారో ... తెలీదుగానీ... నేను మాత్రం నా వంటికి చిలిలా పేర్చుకున్నాను... ఈ నిట్టూర్పుల్లో కాలిపోతున్నాను...

'నాన్నా — ఫీజు కట్టడానికి ఈరోజే ఆఖరు...'

'ఏవండీ... ఇంట్లో సరుకులన్నీ నిండుకున్నాయ్...'

'నాన్నా... ఈ నెల్లో ఒక్క సినిమా చూపించలేకపోయావ్...'

'ఏవండీ... పెద్దదానికి ఇరవైయేళ్ళు నిండిపోయాయ్...'

దానికి పెళ్ళి చేసేద్దామనే ఆలోచన వుందా

లేదా!...

'ఏవండీ... ఏవిటండీ... ఎన్నిసార్లు చెప్పినా చెవికెక్కించుకోరు... అంత చేతగానివాళ్ళు... యింతమందిని ఎందుకు కనవిచ్చారు...

— పెళ్ళి సంబంధాలు వెతుకుతారా? లేదా?!

'నాన్నా.. ఒక్క గట్టి లంగా అయినా లేదు... అదే శ్రీలేఖయితే... విప్పిన డ్రెస్సు మళ్ళీ వేస్కోరాదు... తెల్సా?''

'ప్చ్... తెల్లారిందగ్గర్నుంచి... దాదాపుగా ఇవే మాటలు నా జీవితంలో ప్రతిరోజూ... నన్ను పలకరిస్తున్నాయ్... ఏం చెయ్యడం?! గుమస్తాగిరిని వెలగబెట్టి రిటైరైపోయాను.. ఒక్కసారిగా వొచ్చిపడ్డ అరవైవేలతో



చిన్నవాట ఇల్లు కట్టించాను... అది ఇంట్లోవాళ్ళ బలవంతమ్మీదే... 'అద్దె ఇంట్లో... ఇంటి ఓనర్ల ఆజమాయిషీ భరించడం కష్టంగా వుందండీ... నో గుడిసైనా మనదంటూ వుండాలి... వచ్చిన డబ్బుల్తో ఇల్లు కట్టించండి... చెవిలో జోరీగే అయ్యింది శారద... ఇల్లల పోత్తిడి... కట్టేశాను... కానీ తర్వాత అన్పించింది... ఆ ఇల్లు కట్టించకపోతే తేజస్వి పెళ్ళి ఈపాటికి అయిపోయుండేది కదూ!

— కానీ ఏం లాభం... అంతా అయిపోయాక?!... పోనీ యేం చేద్దామన్నా... నా నరాలు నాతో సహకరించవంటున్నాయ్ ... షుగరు, బీపీ, కాళ్ళు లాగడం... ఇవన్నీ... నా వొంట్లోని శక్తిని హరించేస్తున్నాయ్ ... ఏం చెయ్యడం?

— సర్వీస్‌లో వున్నప్పుడే పెద్దమ్మాయిలు ఇద్దరూ గట్టెక్కేశారు.

— వీళ్ళిద్దరూ నా కళ్ళముందు కన్పించే సమస్యలు... ప్రస్తుతం...

— అయ్యో మీకింకా నా కొడుకు... నా ఏకైక కుమారుడు... హరి... గురించి చెప్పనేలేదు... నన్ను పున్నామనరకం నుంచి కాపాడ్తాడో ఏమో తెలీదుగానీ... ఇప్పుడు నన్ను నానాయాతనకీ గురిచేస్తున్నాడు... వాడికి ఇంటి బాధ్యతలు పట్టవు. వాడి గురించి వాడు చూస్కోటానికే టైం సరిపోదు?! మా గురించేం పట్టించుకుంటాడు...

'అంకుల్' అన్న పిలుపు నన్ను తట్టింది.

— ఎదురుగా వైశాలి...

'ఇదిగో... నిన్ననే చెప్పాను... ఐనా మీరు అలాగే... ఇంత అందమైన ఉదయాన్ని చూస్తే... మీరు దిగులుగా

వున్నారంటే... నాకు బాధగా వుంది...'

— స్వచ్ఛమైన నవ్వు... వైశాలి పెదాలపై... కళ్ళల్లోనూ...!

'పోనీ... వో జోక్ చెప్పనా... కాస్త వల్గర్‌గా అన్పించవచ్చు...' సందేహంగా చూసింది నావేపు...

'చెప్పు...' నాలో ఉత్సుకత...

'మరేమో... ఎవరు ధయిర్యవంతులో తేల్చడానికి వో పోటీ ఏర్పాటు చేయబడింది. ఆ పోటీ వివరాలు...' అని ఆగిపోయి... 'సారీ అంకుల్... ధైర్యవంతులో, బలవంతులో? బలవంతులెవరో తేల్చడానికే కావొచ్చు..

'ఆ — ఆ పోటీ వివరాలు... ఆ పోటీలో పాల్గొనే వ్యక్తి ముందుగా వో బోనులోకి పంపించబడ్తాడు. అక్కడ అతను సింహంతో తలపడి చంపేయాలి... ఆపైన వో ముసలావిడ్ని శారీరకంగా సాటిస్‌ఫై చేయాలి. .. ఒక్కొక్కరే వెళ్తున్నారు.. సింహాన్నేమీ చేయలేక వొస్తున్నారు. ఇంతలో ఓ. సింగ్‌గారు బోన్‌లోపలికెళ్ళి కాస్సేపటికి ఆయాసంతో బయటికొచ్చి ఇలా అరిచారు. 'ఎక్కడా చనిపోయిన ముసలావిడ?'

— కాస్సేపటిదాకా జోక్ అర్థమవలేదు... అర్థమయిన మరుక్షణం

—తెరలు తెరలుగా నవ్వాను... హాయిగా నవ్వాను... నేను అంత పెద్దగా నవ్వడం ఇంట్లో సభ్యులెవరూ వినివుండకపోడంవల్ల నా నవ్వు విని గభాల్న బయటకొచ్చారు.

'నాన్నా... మీరేనా నవ్విందీ...'' ప్రదీప వింతగా అడిగింది.

నవ్వే జవాబుగా ఇచ్చాను.. ఒకే వయస్సులో ఉన్నవాళ్ళు తొందరగా స్నేహితులై పోతారన్నట్టుగా... కేవలం... పది నిమిషాల్లో వైశాలి.. ప్రదీప... తేజస్వి కలిసిపోయారు.

— నవ్వుల పువ్వులు... వాళ్ళ మాటల్లో ఓగఓగ రాలిపోతున్నాయ్ ...

'వైశేవ్...' నిన్నటి పీచుగొంతు... అటుకేసి చూశాను... పిప్పిళ్ళబస్తాలా... వో మధ్యవయస్కురాలు... గునగునా... మా ఇంటి దరిదాపుల్దాగా వొచ్చి...

'ఏవే... రావడం ఆలశ్యం... అప్పుడే రామాయణం మొదలేశావన్న మాట... సిగ్గూశరం వున్నదైతే... ఇంటిపట్టునే వుంటుంది... యిలా వీధులెంట... యిళ్ళెంట తిరగదు... యింట్లో బోల్డంత పనుంది. ఎవడబ్బ చేస్తాట్ట?' చేతులు తిప్పుతూ మూతిని వంకర్లు పోనిస్తూ ఆవిడంటుంటే నాకు చిరాగ్గా అన్పించింది...

—వొచ్చినంత వేగంగానూ వెళ్ళిపోయిందావిడ... మా అందరి మొహాల్లోకోసారి చూసి...

'ఆవిడ... మా అమ్మ... కాదు... పిన్ని... అమ్మ చచ్చిపోయాక పిన్నిని చేస్కున్నాడు నాన్న...' చెప్పేసి వెళ్ళిపోయింది వైశాలి... కథర్థమయిపోయింది... మా వూళేకదా... సవతి బిడ్డతాలూకు ఉనికిని ఆవిడ భరించలేకపోతుండొచ్చు...

— రోజులు గడిచినకొద్దీ... మా ఇంట్లో విడదీయరానంతగా కలిసిపోయింది వైశాలి... తన మాటల గలగలలమాటున వైశాలి పిన్నితాలూకు ఆరళ్ళు... చివాట్లు... ఇవేవీ . విన్పించేవి కావు... ఎప్పుడూ నవ్వుతూ... తుళ్ళుతూ... సెలయేరల్లే... నిజం చెప్పొద్దూ... వైశాలి మాటల్తో నాలో నూతనోత్సాహం ఉరకలేయడం మొదలెట్టింది... బతుకుయొక్క ఆశగా మొలకెత్తడం మొదలెట్టింది...

వో రోజు...

'అంకుల్... ఈ కాస్త రోజుల పరిచయంలో నా కర్థమయ్యిందేవిటంటే మీ సమస్య తేజస్వి... ప్రదీప పెళ్ళి చేయడమెలాగా అని...'అంతేనా?!' నేను మాట చెప్తే ఏవనుకోరు కదా!' బెరుగ్గానే అడిగింది వైశాలి...

చెప్పమన్నట్టుగా చూశాను... నాకు... తన తెలివితేటలమీద నమ్మకముంధి...

'మీరు పొద్దాక ఆలోచిస్తూ అలా అరుగుమీద కూచుని మీనమేషాలు లేక్కేసేబదులు... ఏదైనా పని చేయొచ్చుగా' సూటిగా అడుగుతోంది...

'నాకేం చేతనవుతుంది వైశాలీ... ఈ వయస్సులో' నా గొంతులో నిర్లిప్తత.

'మిమ్మల్నేదో బండలుమోసే పన్జేయమన్లేదే... ఏదైనా వ్యాపారం మొదలెట్టండి?'

'ప్చ్ — పెదవి విరిచాను చిన్నపాటి వ్యాపారమైనా పది పదిహేను వేలైనా ఉండొద్దూ... అంత డబ్బెక్కడుంది... ఎంత లేదన్నా వో ఆరు వేలుంటుందేమో... బ్యాంక్‌లో...'

— నా మాటలు విని మౌనంగా చూసి 'అయిడియా



## ఆహ్వానం

ప్రెస్‌మీట్‌లో ఓ ప్రముఖ హీరోయిన్ తల్లి జగదాంబ—

''వచ్చేనెలే పెళ్ళి. తప్పకుండా మీరంతా రావాలి మరి'' అంది సంతోషంగా.

ఓ విలేకరి— ''మరి అమ్మాయి పెళ్లని చెప్పలేదేంటండీ?'' అని అడిగాడు.

''ఏం వేళాకోళంగా వుందా? పెళ్ళి అమ్మాయికి కాదు నాకు—'' అంది కొప్పు సవరించుకుంటూ.

—జి.లలిత (ఒంగోలు)

అరిచింది.

'ఏవిటది?' ఆసక్తిగానే చూశాను.

'ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ ప్రారంభించండి. మన టౌన్‌లో లేదుకదా... మంచి గిరాకీ వుంటుంది...'

'ఫాస్ట్‌ఫుడ్' గురించి వాకొంచెం అయిడియా... కాదు... తెలివి వుండడంతో ఆలోచనల్లో పడిపోయాను.

'ఉమెన్స్ కాలేజ్ ముందు... సెంటర్ ఓపెన్ చెయ్యండంకుల్... ఇక బదుద్దాయిలంతా మీ సెంటర్ ముందరే' స్థలం నిర్ణయిస్తూ తనే చేసేసింది.

— తను చెప్పిన వారం తర్వాత సెంటర్ ఓపెన్ చేశాను... నిజమే.. మంచి గిరాకీగా వుంది. అదీగాక వైశాలి చెప్పినట్టు కల్తీపదార్థాల్తో ఆహారపదార్థాల్ని తయారుచేయడంవల్ల అప్పటికప్పుడు లాభాలొస్తే రావొచ్చేవోగానీ వ్యాపారం స్థిరంగా వుండదు. జనాల్లో క్రేజ్ తగ్గుతుంది' ఆ మాటల్ని దృష్టిలో వుంచుకుని రుచికరంగా పదార్థాల్ని తయారుచేయించడం మొదలెట్టాను...

— అప్పటిదాకా· ఊరుమీదపడి తిరిగే మా హరి




రాజ్‌కపూర్ 'సంగమ్' సినిమాలో తను పోషించిన పాత్రకి మొదలు దిలీప్‌కుమార్‌నే ఎన్నుకున్నారు. దిలీప్ బిజీగా ఉండటంవల్ల... ఆ పాత్రని ఆయన చెయ్యలేకపోయారు.

అలాగే... గురుదత్.... 'ప్యాసా', 'కాగజ్‌కి ఫూల్' సినిమాల్లో దిలీప్‌కి అవకాశం వస్తే... 'ప్యాసా'లో పాత్రకీ... 'దేవదాస్'కి దగ్గర పోలికలు ఉండటంవల్ల అదీ, కథ నచ్చక 'కాగజ్‌కి ఫూల్' రెండూ చేయలేదు.

దిలీప్ నటించకపోయినా ఈ సినిమా లన్నీ హిట్ సినిమాలే.

—వింజమూరి కృష్ణమూర్తి

మిస్ హిట్స్





### ఏమొస్తుంది

"ఏరా రామూ... ఒకటినుండి రెండు, దాన్నుంచి మూడు, అందులోంచినాలుగు... అలా తీసుకొంటూ పోతే చివరకు ఏమొస్తుంది?" అడిగారు లెక్కల మాస్టారు.

"పిచ్చొస్తుందిసార్" చెప్పాడు రాము.

—ఎస్.తాండవకృష్ణ
(మచిలీపట్నం)

ఏదో ప్రైవేటు కంపెనీలో జాయినయ్యాడు... అదీ వైశాలి బలవంతమ్మీదే... నెలకి ఆరొందరు వొస్తే ఖర్చు పెట్టకుండా ఇంట్లోకి ఇచ్చేస్తున్నాడు... ఆ డబ్బులైనా మొదట్లో ఇచ్చేవాడు కాదు.. కానీ వైశాలి మాటలు 'పోన్లెండి... డబ్బులియ్యకపోతేమాయె... అచ్చోసిన ఆంబోతులా ఊరిమీద పడి తిరిగేవాడు... ఇప్పుడు కాస్త పనైనా నేర్చుకుంటున్నాడుగా' ఏవనిపించిందో ఖర్చులు తగ్గించేశాడు...

—బలవంతంగా... నా చేత ఓ కుట్టుమిషన్ కొనిపించింది వైశాలి — తేజస్వికి... ప్రదీపకి కుట్టడం వొచ్చివుండడంతో 'వాళ్ళిద్దరూ అలా తిని కూర్చోడమెందుకూ... కుద్దే ఓ ఇరవై రూపాయలన్నా రావూ రోజుకి" అంటూ నాచేత కొనిపించింది. నిజమే కొద్ది రోజులకే బట్టలు కుట్టించుకునే వాళ్ళ రద్దీ ఎక్కువయింది. అదీగాక అల్లికపనులు కూడా చేసిపెట్టడం మొదలెట్టారు తేజస్వి... ప్రదీప...

— రోజూ నాలుగు డబ్బులు కదిలేసరికి... మా ఇంట్లో జీవకళ ఎందుకుంది...

— నా వ్యాపారం ఎలా అభివృద్ధి చెందిందంటే, అంచెలంచెలుగా కొద్ది నెలల్లోనే బాగా నిలదొక్కుకోగలిగాను... పన్లో పనుకుని వో త్రీస్టార్ హోటల్‌ని లీజ్‌కి తీస్కున్న నేను సంవత్సరానికల్లా ఆ హోటల్ కొనేశాను... వైశాలి సలహావల్లే చేయగలిగాను...

— అప్పట్నుంచి నేనిక వెనక్కి చూడలేదు... మా పెంకుటిల్లు స్థానే ఆధునాతనమైన మేడ... ఓ మెర్సిడెస్ బెంజ్... మారుతి... ఓ రెండు హోండాలు... ఇవన్నీ గారేజీలో చేరిపోయాయి. వీటితోపాటే శారద వంటిమీద వగల సంఖ్య... బ్యాంక్‌బ్యాలెన్స్!!

— శిథిలావస్థలో వున్న ఓ సినిమాథియేటర్‌ని చౌకగా కొనేసి... కొత్త హంగులు అద్దించేశాను...

— ఓ హోల్‌సేల్... మా ఏరియా అంతటికీ సప్లయ్ చేసేట్టుగా... బ్రాందీ షాప్... హరితో ప్రారంభింపజేశాను...

డబ్బు... డబ్బు... డబ్బు...!!

—బానేవుంది. కానీ లోపమల్లా పెరిగిన డబ్బుతోపాటే... మా ఇంట్లో వాళ్ళల్లో దర్పం... అహంభావం... గర్వం.. ఇత్యాదులన్నీ ఏకబిగిన పెరిగిపోయాయి. మధ్యలో డబ్బొచ్చిపడితే ఇలాగే వుంటుందేమో' నవ్వుకునేవాణ్ణి. కానీ ఒక్కటే బాధ. వైశాలిని నిర్లక్ష్యం చేస్తున్నారు వాళ్ళు... మేం యింతలా ఎదిగిపోడానికి వెనకాల వైశాలి ఇచ్చిన ప్రోత్సాహం... హస్తం... ఇవన్నీ ఉన్నాయని తెలిసీ తనను తప్పుకు తిరుగుతున్నారు వాళ్ళు...

— ఈ లోపునే వైశాలి నాన్న గుండెజబ్బుతో చనిపోయాడు... ఆయన పోయాక వైశాలి కష్టాలు ఇంకా తీవ్రమైపోయాయి.... ఓ రోజు రాత్రి పదకొండు గంటల ప్రాంతంలో తలుపుతట్టింది వైశాలి... అందరూ ఎవరి రూముల్లో వాళ్ళు నిద్రపోతున్నారు... నేను వెళ్ళి తలుపు తెరిచాను... ఏడుస్తో... నన్ను చుట్టుకుపోయింది... ఎప్పుడూ తన కళ్ళెంట నీళ్ళు చూడలేదు నేను... ఇప్పుడేడుస్తోందీ అంటే?

'ఏమయిందిరా?' అనునయించాను.

'అంకుల్... మా పిన్ని ఏవందో తెల్సా... నువ్వు, ఆ ముసలాయనా ఎప్పుడ్చూసినా యికయికలు... పకపకలు... ఆ ఇంట్లోనే ఇరవైనాలుగ్గంటలూ... ఎన్నిసార్లు నిన్ను పక్కమీదికి లాక్కున్నాడో ఏవిటో... ఆ ఇంట్లోనే వుండు.. అంటూ నన్ను బయటికి గెంటేసి తలుపేసుకుంది...' వెక్కివెక్కి ఏడుస్తోంది వైశాలి.

— ఆ రాత్రి మా ఇంట్లోనే పడుకుంది. తెల్లరి వైశాలిని తీసుకుని... వైశాలి ఇంటికి వెళ్ళాను. నా ఉద్దేశం ఆవిడ తప్పుని ఎత్తిచూపుదామని... కానీ ఇంటికి తాళం... ఆరాతీస్తే రాత్రే ఇల్లు ఖాళీచేసి వెళ్ళిపోయిందని తెలిసింది. ఎక్కడికో తెలీలేదు... వైశాలిని మా ఇంటికే తీస్కొచ్చాను... మా ఇంట్లోనే వుండమన్నాను.

—వైశాలిని చూసి ముక్కు విరిచింది శారద.

— చాటుగా గుసగుసలు పెట్టారు తేజస్వి, ప్రదీప...

— దానికితోడు... ఎకౌంట్సన్నీ వైశాలి చూడ్డం మొదలెట్టడం... ఆ బాధ్యత నేనే అప్పగించాను తనకి... ఇది చూసి వో రోజు కడుపులో వున్నదంతా కక్కేసింది శారద. . వైశాలి ముందరే...

— 'మీకూ వైశాలికి ఏ సంబంధం లేందే అంతగా దేవిరిస్తున్నారా?"


— నేను స్తబ్దంగా అయిపోయాను... యిన్నాళ్ళూ కాపురం చేసింది ఈ మనిషితోనేనా అన్న అనుమానమేసింది.

'నాకు తేజస్వి... ప్రదీపలెంతో... వైశాలీ అంతే' అని చెప్పాలనిపించలేదు.

నెమ్మదిగా అన్నాను... 'వైశాలికీ... నాకున్న సంబంధమేవిటో కొద్దిరోజుల్లో తేల్చేస్తాను' అని... ఆరోజు మా హోటల్ మానేజర్... సుధామతో మాట్లాడాను... మరుక్షైన కుర్రాడు... తల్లీదండ్రీ లేరు... నేను అడిగిన విష్యానికి తలూపి... నాతోపాటే వచ్చి వైశాలిని చూశాడు... వైశాలితో పెళ్ళికి ఒప్పుకున్నాడు... వైశాలీ అంగీకరించింది.

— వైశాలి పెళ్ళిరోజు...

— ఎరేంజ్‌మెంట్స్ అన్నీ బ్రహ్మాండంగా చేయించాను... కానీ ఒకటి... కన్యాదానం చేస్తున్నప్పుడు నాకు తోడుగా ఇంకో స్త్రీ కావాలి... శారదని ఆ స్థానంలో కూర్చోపెట్టడం సుతరామూ ఇష్టంలేదు నాకు... ఏం చెయ్యడం?" మా ఇంటికెదురుగ్గా మరిచెట్టు కింద కూచునే బిచ్చగత్తెని తీసుకొచ్చాను దబ్బిచ్చి!! కాళ్ళు కడుగుతున్నప్పుడు నాతోపాటు సహకరించిందావిడ... శారద ముందు నివ్వెరపోయి ఆపైన మెటికలు విరవడం గమనించకపోలేదు... నేను..






ఒకప్పటి హీరోయిన్ 'మాలా సిన్హా' కూతురే ప్రతిభ. ప్రతిభ ఈ మధ్య ఒకనాటి హీరో బైముఖర్జీ కొడుకుతో ప్రేమలో పడిందని అక్కడక్కడ చెవులు కొరుక్కుంటున్నారు.

"మీ గురించి ఎవరికీ తెలీని ఓ రహస్యం' చెప్పమని ప్రతిభని అడిగితే...

"ఇప్పటికీ... అప్పుడప్పుడు అమ్మే బాత్‌రూమ్‌లో నాకు స్నానం చేయిస్తుంది.."

ప్రియుడైతే సిగ్గుపడాలికానీ... అమ్మే కద సిగ్గెందుకు?

—వింజమూరి కృష్ణమూర్తి

సిగ్గు... సీక్రేట్



# జర్నలిస్టు కావాలనుకుంటున్నారా?

## ఉత్సాహమున్న యువతీ యువకులకు మంచి అవకాశం!

ప్రముఖ వ్యక్తుల్ని ఇంటర్‌వ్యూ చెయ్యాలని పత్రికల్లో రాసి పేరు తెచ్చుకోవాలని వుందా?

రాసే అభిలాష, చక్కని అభిరుచి వుంటే ఆంధ్రభూమి సచిత్ర వారపత్రిక మిమ్మల్ని మంచి ఫ్రీలాన్స్ జర్నలిస్టుగా తయారుచేస్తుంది.

వెంటనే మీ పాస్‌పోర్ట్ సైజు ఫొటోతో బయోడాటా వివరాలు పంపించండి.

ఎడిటర్, ఆంధ్రభూమి సచిత్ర వారపత్రిక, 36, సరోజినీ దేవి రోడ్,
సికిందరాబాద్ – 500003.

—పెళ్ళి తతంగం ముగిసింది...

— తర్వాతి భాగం... డ్రింక్స్... ఆపైన డిన్నర్...

ఆ హడావుడిలోనే వైశాలి నా దగ్గరకొచ్చి 'అంకుల్ ఈ పట్టుచీర ఇబ్బంది పెడ్తోంది నన్ను' ముద్దుగా అడిగింది... 'చీర మార్చుకో' నవ్వేశాను.

అందరూ తాగుతున్నారు. వైశాలి వెళ్ళిన కాస్సేపటికే మా హరి నెమ్మదిగా జారుకోవడం గమనించాన్నేను.. మామూలుగా వుండిపోయాను... కానీ ఎంతకీ వైశాలి రాదేం... అప్పుడొచ్చింది అనుమానం... వెంటనే పైకి పరిగెత్తాను.. ఎదురుగా హరితో పెనుగులాడ్తూ వైశాలి... మైగాడ్... ఇద్దరి మధ్యకీ వెళ్ళి హరిని పక్కకి లాగి 'స్టుపిడ్ వైశాలి నీ చెల్లెల్లాంటిది... అలాంటిది' నా మాటలకి అడ్డొస్తూ 'ఏం. పిన్నిలాంటిది కాదా?' ముద్దగా అంటూ... మళ్ళీ వైశాలిమీదకి లంఘించాడు.

నా ఎదురుగానే చప్పున మూలకున్న హాకీస్టిక్‌తో బలంగా వాడి తలను బాదాను.

వాడి తల విచ్చుకుంది... వాడు వేసిన కేకకి అందరూ పైకి పరిగెత్తుకొచ్చారంతా...

జరిగింది తెలుసుకుని శారద 'వాడికిష్టమనిపించిందీ చేయబోయాడు... ఏదో తెలీక... అంతమాత్రాన చావకొట్టాలా?' ఆ మాటలకి ఇన్నాళ్ళుగా అణచిపెట్టుకున్న అసహనం నాలో బద్దలయింది.

'రేప్పొద్దున ఇలాగే తాగిన మత్తులో నీ బిడ్డలమీదో... నీ మీదో చెయ్యేస్తాడు... అప్పుడూ ఇలాగే సర్దిచెప్పుకో...

ఆవేశం నాతో నానా మాటలూ అన్పింపజేసింది...

— పోలీసులకి ఎవరు ఇన్‌ఫాం చేశారో తెలీదుగానీ వొచ్చేశారు వాళ్ళు...

జైలుకి వెళ్ళాను... ఆ పైన కోర్టుకి... నాకున్న డబ్బుతో న్యాయాన్ని కొనొచ్చు... కానీ నాకిష్టంలేదు.. కొడుకుమీద హత్యాప్రయత్నం చేశానన్న నేరంమీద.

— ఆ ప్రయత్నం వెనకాలి కారణాల్ని వాళ్ళు పరిశీలించలేదు. నేనూ చెప్పలేదు.

యావజ్జీవ కారాగారశిక్ష.

— నన్ను చూడ్డానికొచ్చిన వైశాలికి... నా వీలునామా అందించాను...

ఆస్తి మొత్తం... ఒక్క ఇల్లూ... కొంత డబ్బుని శారదకొదిలేసి వైశాలి పేరు మీదుగారాశాను. యే అనాథ శరణాలయాన్నో ఆరంభించమని కోరాను.

'నా చివరి కోరికగా ఇలా రాశాను'

'నా అంత్యక్రియలు వైశాలి చేతులమీదుగా జరగాలని' ఎందుకంటే నా పెదాలపై విచ్చిన నవ్వుకి కారణం వైశాలి!!

*

